**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 20.09.2017.**

# <u>దసరా బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమావేశం</u>

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ది.21.09.2017 నుండి ది.30.09.2017 వరకు జరిగే దసరా ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని దసరా బందోబస్తుకు వివిధ జిల్లాల నుండి వచ్చిన మరియు కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ మరియు పై స్థాయి పోలీసు అధికారులతో ది.20.9.17న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నగర పోలీస్ కమీషనర్ గారు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణలో బందోబస్తు విధులు మరియు భక్తులతో ఏ విధంగా ప్రవర్తించాలో తదితర విషయాలపై పలు సూచనలు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా ఉత్సవాల బందోబస్తును శాంతి భద్రతల సమస్యలకు సంబంధించిన బందోస్తుగా భావించకూడదని, వివిధ ప్రాంతాల నుండి భక్తి భావంతో యాత్రికులు నగరానికి విచ్చేస్తారని, ఆ సమయంలో వారితో మన ప్రవర్తన స్నేహపూర్వకంగా ఉండాలని, పండుగ విశిష్టతను దృష్టిలో ఉంచుకొని భక్తులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరితో మృదువుగా మాట్లాడుతూ వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలకు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కర్తవ్య దీక్షతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సిపి గారు తెలియజేయడం జరిగింది.

పోలీస్ సిబ్బందికి మూడు షిప్టులు కాబట్టి సమయపాలన పాటిస్తూ నిర్ధేశించిన సమయానికి పాయింట్‌కు హాజరుకావాలన్నారు. ప్రతి ఒక్కరి దృష్టి పోలీసులపై ఉంటుందన్న విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలని, ఏఒక్కరూ చిన్న పొరపాటు చేసినా అది యావత్ పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరు తెస్తుందన్నారు. కాబట్టి ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా మరియు అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. గతంలో జరిగిన కృష్ణాపుష్కరాలు మరియు దసరా సమయంలో బందోబస్తు విధులను స్ఫూర్తిగా తీసుకుని సేవా భావంతో ప్రమాదాలకు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కర్తవ్య దీక్షతో విధులు నిర్వహించడం ద్వారా పోలీసు వ్యవస్థకు మంచి పేరును తీసుకు రావాలని అలాగే భగవంతుని ఆశీస్సులకు పాత్రులు కావాలని పోలీస్ కమీషనర్ గారు కోరారు.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతి రాణ టాటా ఐపిఎస్, లా & ఆర్డర్ 2 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే అధికారులు మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

--xx--